క్రీడలతో మానసికోల్లాసం

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



మార్లపాడుతండాలో క్రికెట్ పోటీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటరూరల్, జనవరి 11 : క్రీడలు మానసీక,శరీరక ఉల్లాసాన్ని కల్గిస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని మార్లపాడు,అక్కారం, ఘణపూర్ గ్రామా ల్లో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని సూచించాచారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంత్రియానాయక్, మాజీఎంపీపీ రామనాథం,సర్పంచ్ భాస్కర్, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గుండాల శివుడికి అమవాస్య పూజలు

స్వామివారికిపూ జలు చేస్తున్న భక్తులు

వెల్దండ, జనవరి 11 : మండలంలోని గుండాల గ్రామంలో మరో దక్షిణకాశిగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ అంబరామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా అర్చకులు శివుడికి తైలాభిషేకం పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొనిశి వపార్వతులనుద ర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్, అర్చకులు ఉన్నారు.

పెండింగ్ పనులను పూర్తిచేయాలి

ఊర్కొండ, జనవరి 11 : విద్యుత్ అధికారులు అన్ని గ్రామాల్లో పెండింగ్ పనులను పూర్తిచేయాలని ఎంపీపీ రాధ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నాడు ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పూర్తి చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ చిన్నకిష్టప్ప, ఎంపీడీవో ప్రభాకర్, మండల కోఆప్షన్ కలీంపాషా, సర్పంచులు ఆంజనేయులు పాల్గొన్నారు.

హిట్‌అండ్‌రన్ జీవోను రద్దు చేయాలి

- జాతీయ రహదారిపై డ్రైవర్ల రాస్తారోకో

జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న డ్రైవర్లు

చారకొండ, జనవరి 11 : డ్రైవర్ల పాలిట శాపంగా మారను న్న భారతీయ న్యాయ సంహిత 106/2 జీవో హిట్ అండ్ రన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లారీడ్రైవర్ల అసోసియేష న్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కోదాడ-జడ్చర్ల జా తీయ రహదారిపై డ్రైవర్లు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వ విధానాలతో కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏ ర్పడిందని, తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తుందని, తమ హక్కుల సాధనకు ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డ్రైవర్లువెం కటయ్యగౌడ్, మల్లేశ్‌గౌడ్, రాములు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆల కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బీరం పరామర్శ

ఆలశశి వర్ధన్‌రెడ్డిచి త్రపటానికిని వాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, జనవరి 11: దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. గురువారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాశ్‌రావు అడ్డాకుల మండలం అన్నసాగర్ గ్రామానికి చేరుకొని శశివర్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

స్వామి వివేకానంద జయంతి "యువజన దినోత్సవం" శుభాకాంక్షలు
శ్రీ అయ్యప్ప స్వాచరల్ ఆయిల్ కట్టె గానుగ నూనెలు
SBI పద్మావతి కాలనీ బ్రాంచ్ ఎదురుగా, మహబూబ్‌నగర్. సెల్ : 9700618560
మా వద్ద పల్లినూనె, కొబ్బరి నూనె (బురిడీ) నువ్వుల నూనె, సన్‌ఫ్లవర్ కుసుమ నూనె, ఆముదం నూనెలు లభించును

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

LOST
★I, Mr. P.HANUMANTH RAO have Lost Original Sale Deed No. 16593/2003 of Plot No. 362 at Kranthi Colony, Chengicherla Village, Medipally Mandal, Medchal-Malkajgiri Dist. at Balanagar on 30-12-2023. No questions will be asked, kindly handover the same. Finders will be suitably rewarded... P.Hanumanth Rao, Flat No. 803, Ratnadeep Residency, New Nallakunta, Hyderabad. Cell:9391033766.
NT-319462

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయాలి

- పిల్లలను పనుల్లో పెట్టుకుంటే చర్యలు
- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 11 : బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై పోలీస్, విద్య, వైద్య, కార్మిక, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బాలల సంక్షేమ సమితి అధికారులు, సభ్యులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జిల్లాలో జనవరి 1 నుంచి ప్రారంభమైందని, జనవరి 31 వరకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేసి తప్పిపోయిన పిల్లలు, బాలకార్మికులు, భిక్షాటన చేస్తున్న పిల్లలు, అక్రమ రవాణా, నిరాధరణకు గురవుతున్న పిల్లలను గుర్తించి వారి పునరావాసానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ డివిజన్ల లో మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు, ఒక్కో బృందంలో పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్, నలుగురు పోలీస్ కానిస్టేబుల్స్, ఒక లేబర్ అధికారి, బాలల పరిరక్షణ అధికారి, చైల్డ్‌లైన్ అధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి ఉంటారన్నారు. అందరూ సమన్వయంతో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. హోటళ్లు, పరిశ్రమలు, పత్తి చేలల్లో పిల్లలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత యాజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, అదనపు ఎస్పీ రామేశ్వర్, బాలల సంక్షేమ సమితి చైర్మన్ లక్ష్మణరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి వెంకటలక్ష్మి, జిల్లా లేబర్ అధికారి షఫీయోద్దీన్, బాలల పరిరక్షణ అధికారి శ్రీశైలం, జీసీడీవో సూర్యచైతన్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యఛేదనలో ముందుండాలి

నాగర్‌కర్నూల్, జనవరి 11 : ప్రభుత్వం నిర్దేశించతచిన లక్ష్యాలను చేరుకోవడంలో రెవెన్యూ ఉద్యోగులు ముందుండాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావుతో కలిసి రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఐదు గ్యారెంటీల దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజు, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వెంకటరమణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖాజామైనొద్దీన్, జిల్లా కోశాధికారి కరుణాకర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, తాసీల్దార్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

- జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాల్లో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణరెడ్డి

స్థాయి సంఘం సమావేశంలోస మస్యలపైచర్చిస్తున్నఎమ్మెల్యేలు

నాగర్‌కర్నూల్, జనవరి 11: సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కలసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. గురువారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శాంతకుమారి అధ్యక్షతన స్థాయీ సంఘం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో పలు అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, అటవీశాఖ, జిల్లా పంచాయతీ ఇంజినీరింగ్‌శాఖ, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మైనార్టీ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్, మిషన్ భగీరథ, మహాత్మా జ్యోతిబాపులే గురుకులాలు, ట్రైబల్ వెల్ఫేర్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలపై రాత్రి 7.30 గంటల వరకు సమావేశాలు కొనసాగాయి. ఈ సందర్భంగా అధికారుల నిర్లక్ష్యంతో షెడ్యూల్డ్ కులాలు, గురుకుల హాస్టళ్లలో వసతులు, విద్యపై సరైన పర్యవేక్షణ లేక పేద విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి విచారం వ్యక్తం చే శారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గురుకుల విద్యాలయాల్లో బిల్లులు, సమస్యలపై ముఖ్యమంత్రితో మాట్లాడి వెంటనే నిధులు విడుదల య్యేలా చూస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. వేసవి కాలంలో జిల్లాలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికా ప్రకారం పనిచేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అధికారులకు సూచించారు. వచ్చే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల సమస్యల పట్ల జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు వారు తెలిపారు. స్థాయీ సంఘ సమావేశాలకు అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్‌కు సూచించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఉష, జెడ్పీటీసీలు ఏవీఎన్.రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

గడువులోపు సీఎంఆర్ రైస్ అందించాలి : అదనపు కలెక్టర్

నాగర్‌కర్నూల్, జనవరి 11: 2022-23 ఖరీఫ్ సీఎంఆర్ రైస్‌ను గడువులోపు అందించాలని అదనపు కలెక్టర్ సీ తారామారావు మిల్లర్లకు సూచించారు. గురువారం మిల్లర్లతో సీఎంఆర్ రైస్‌పై సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈనెల 30వ తేదీ వరకు పెండింగ్ సీఎంఆర్ రైస్ ఎఫ్‌సీఐకి అందించాలని సూచించారు. జిల్లా లో ఇంకా 52 శాతం సీఎంఆర్ రైస్ పెండింగ్ ఉందన్నారు. జిల్లాలోని 109 మిల్లర్లకు 92 వేల 897 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ ఎఫ్‌సీఐకి అందించాల్సి ఉండగా ఇప్పటి వరకు 44 వేల 153 మెట్రిక్ టన్నుల రైస్ అందించడం జరిగిందని, మిగతా 48, 744 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ ఈనెల 30 వరకు అందించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువజనోత్సవాలకు కల్వకుర్తి వాసి

కల్వకుర్తి, జనవరి 11 : స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈనెల 12 నుంచి 16వ వర కు నిర్వహించనున్న జాతీయ స్థాయి యువజన ఉత్సవాలకు కల్వకుర్తి స్వామి వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు శివకుమార్ ఎంపికైనట్లు మహబూబ్‌నగర్ జిల్లా యువజన అధికారి కోటానాయక్ తెలిపారు. జాతీయస్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొంటున్నందుకు చాలా గర్వంగా ఉందని శివకుమార్ తెలిపారు.

'దళితబంధు' ఆపాద్దు

కొల్లాపూర్, జనవరి 11 : దళితుల అభ్యున్నతి కోసం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు పథకాన్ని ఆపొద్దని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవనికుమార్‌మాదిగ సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం సంఘం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి దళితుల పొట్టగొట్టే చర్యలకు పాల్పడకుండా దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తూ దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు.

శతాధిక వృద్ధురాలు మృతి

తాడూరు, జనవరి 11 : మండలంలోని సిర్సవాడ గ్రామానికి చెందిన గంటా వెంకట్రామమ్మ (108) గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుమారుడు పాన్‌కాల్‌రెడ్డి తెలిపారు. ఆమెకు ఏడు మంది కుమారులు, ఓ కుమార్తె సంతానం. వెంకట్రామమ్మ భర్త రాంరెడ్డి 30 ఏండ్ల కిందట మృతి చెందాడని తెలిపారు.

బోరుమోటర్ల దొంగల అరెస్టు

నాగర్‌కర్నూల్, జనవరి 11 : వ్యవసాయ బోరు మోటర్ల దొంగతనాలకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని తూడుకుర్తి గ్రామానికి చెందిన దాసరి మహేశ్, గుంటి కరుణాకర్ పెద్దాపూర్‌తోపాటు జిల్లా కేంద్రంలోని గత కొన్ని రోజులుగా బోరు మోటర్ల దొంగతనానికి పాల్పడుతున్నట్లు తెలిపారు. చోరీ చేసిన మోటర్లను జిల్లా కేంద్రంలో పాత ఇనుప సామాను కొనుగోలు చేసే లక్ష్మయ్య, సురేశ్‌లకు విక్రయించేవారన్నారు. గత నెలలో పెద్దాపూర్ గ్రామంలో వ్యవసాయ బోరు మోటర్ చోరీపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులతో పాటు కొనుగోలు చేసిన వారిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రేనాటి వీరుడు ఓబన్న

- స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర కీలకం
- సేవలను గుర్తించి జయంతి వేడుకలు
- జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి శ్రీధర్‌జీ

నాగర్‌కర్నూల్‌లో ఓబన్న చిత్రపటానికిని వాళులర్పిస్తున్నఅధి కారులు,నా యకులు

నాగర్‌కర్నూల్, జనవరి 11 : స్వాతంత్ర్య పోరాటంలో రేనాటి వీరుడు వడ్డె ఓబన్న పాత్ర కీలకమని జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి శ్రీధర్‌జీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓబన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీధర్‌జీ మాట్లాడుతూ బ్రిటీశ్ వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన యోధుడు ఓబన్న అని కొనియాడారు. నాటి పోరాటంలో రేనాటి ప్రాంతంలో ఉయ్యాలవాడ నర్సింహారెడ్డికి అంగరక్షకుడిగా, సైన్యాధ్యక్షుడిగా ఆయన వీరోచిత పోరాటం చేశాడని గుర్తు చేశారు. వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బంగారయ్య మాట్లాడుతూ బహుజనులందరూ గర్వపడేలా ప్రభుత్వం మొదటిసారిగా వడ్డెర ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి భూపాల్‌రెడ్డి, సివిల్ సప్లయి డీఎం బాలరాజు, వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసర్ల వెంకటస్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు శ్రీశైలం, డాక్టర్ కురుమూర్తి, వెంకటస్వామి, సుధాకర్, తిరుపతయ్య, సుబ్బయ్య, మద్దిలేటి పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 11 : పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గురువారం వడ్డె ఓమన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సంఘం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండల వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుమూర్తి, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు వెంకటస్వామి, మండల అధ్యక్షుడు బీసన్న, నాయకులు , సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో వడ్డెఓ బన్నచి త్రపటానికిని వాళులర్పిస్తున్న సంఘం నాయకులు

ఘనంగా వివేకానందుడి జయంతి

నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 11 : మండలంలోని గగ్గలపల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం వివేకానందుడి జయంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగరాజు , ఉపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలకపల్లిలో...

తెలకపల్లి, జనవరి 11 : యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని గాంధేయ వాది డాక్టర్.ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో ని సోషల్ వెల్ఫేర్ గురుకుల పా ఠశాలలో గురువారం వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన స దస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి శ్రీలత, ఉపాధ్యాయులు , వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి సంపత్, కుమార్, కిశోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నగా ంధేయ వాది డాక్టర్. ప్రసాద్

కొల్లాపూర్ మండల సభ వాయిదా

కొల్లాపూర్, జనవరి 11 : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక శుక్రవారానికి వాయిదా వేసినట్లు ఎంపీడీవో చెన్నమ్మ తెలిపారు. ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎల్లూరు ఎంపీటీసీ సోమిశెట్టి మంజులతో పాటు పలువురు సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. కాగా మండలంలోని మొత్తం 9 ఎంపీటీసీ స్థానాల్లో బీఆర్ఎస్ సభ్యులే గెలిచారు. ఇందులో సింగవట్నం ఎంపీటీసీ గాదెల సుధారాణి ఎంపీపీ పదవితో సహా రాజీనామా చేసిన విషయం విధితమే. దీంతో 8మంది సభ్యులుండగా వైస్ ఎంపీపీగా ఉన్న మొలచింతపల్లి ఎంపీటీసీ సభావట్ భోజ్యానాయక్ ఇన్‌చార్జి ఎంపీపీగా కొనసాగుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మిగితా ఏడుగురు ఏడుగురు సభ్యులు బీఆర్ఎస్ వారే కావడంతో గురువారం జరుగాల్సిన మండల సభకు ఎల్లూరు ఎంపీటీసీ తప్పా మిగితా వారు ఇన్‌చార్జి ఎంపీపీ భోజ్యానాయక్ వైఖరికి నిరసనగా సభకు హాజరు కాలేదు దీంతో కోరం లేక శుక్రవారానికి సభ వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

అవిశ్వాస తీర్మాణం..

ఇన్‌చార్జి ఎంపీపీగా కొనసాగుతున్న భోజ్యానాయక్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టన్నుట్లు నార్లాపూర్ ఎంపీటీసీ పాండునాయక్ తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన భోజానాయక్ ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడని పార్టీ పిరాయింపులను సహించేది లేదన్నారు. మండలంలో మెజార్టీ ఎంపీటీసీలు తమ పార్టీ వారే ఉన్నందున ఇన్‌చార్జి ఎంపీపీపై త్వరలో అవిశ్వాస తీర్మాణాన్ని పెట్టి పదవి నుంచి దింపుతామన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం, జనవరి 11 : శ్రీశైల మహా క్షేత్రంలో శుక్రవారం నుంచి మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఈవో పెద్దిరాజు గురువారం ప్రకటనలో తెలిపారు. పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులుపాటు వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాల్లో భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రతిరోజూ విశేష పూజలు ఉంటాయని పేర్కొన్నారు. శుక్రవారం యాగశాల ప్రవేశం, వేదస్వస్థి, శివసంకల్పం, చండీశ్వరపూజ, వాస్తుహోమం, మండపారాధనలు తదితర పూజలు ఉంటాయన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతిసం బురాలు

కల్వకుర్తి, జనవరి 11 : మండలంలోని లింగసానిపల్లి యూపీఎస్ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు ముగ్గులు వేయగా, గాలిపటం ఎగురవేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు

కోడేరు, జనవరి 11 : మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలు అలరించాయి. విజేతలకు బహుమతులు అందజేస్తామని హెచ్ఎం శ్రీలత తెలిపారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జనవరి 11: మండల కేంద్రంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు ముగ్గులువేశారు. కార్యక్రమంలో జిల్లా యోగా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ హెచ్ఎం వాణి, ఉపాధ్యాయులు లక్ష్మి పాల్గొన్నారు.

తెలకపల్లిలో..

తెలకపల్లి, జనవరి 11 : మండల కేంద్రంలోని కేకేరెడ్డి పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గులతో అలంకరించారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 11 : జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి, పాఠశాల అధ్యక్షులు రమేశ్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మవారి విగ్రహానికి పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు

పెంట్లవెల్లి పాఠశాలలో సంబురాల్లో విద్యార్థినులు

కల్వకుర్తిలో బహుమతులు ఇస్తున్న మున్సిపల్ చైర్మన్

అచ్చంపేటలో జెడ్పీ పాఠశాలలో భోగిమంటలు